క్లుప్తంగా

నేడు, రేపు క్రోసూరులో గడప గడపకు మన ప్రభుత్వం

క్రోసూరు: క్రోసూరు సచివాలయం-2 పరిధిలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆధ్వర్యంలో సోమ, మంగవారాలు (30,31 తేదీల్లో) గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరుగుతుందని ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి దర్శి వెంకటేశ్వరరావు ఆదివారం తెలిపారు. క్రోసూరు సచివాలయం-2 పరిధిలో సాయంత్రం 4 గంటల నుంచి ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఇంటింటికీ వెళ్లి సంక్షేమ ఫలాల లబ్ధిదారులతో మాట్లాడుతారు. అదేవిధంగా సమస్యలేమైనా ఉంటే అక్కడి ప్రజలను అడిగి తెలుసుకుంటారన్నారు. కావున ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ కార్యకర్తలు తప్పక పాల్గొనాలని ఆయన కోరారు.

మెడిసిన్ విద్యార్థికి స్నేహహస్తాలు చేయూత

అచ్చంపేట: ప్రతిభతో మెడికల్ సీటు సంపాదించిన నిరుపేద విద్యార్థికి హాస్టల్ ఫీజు నిమిత్తం స్నేహ హస్తాలు ఫౌండేషన్ వారు సంఘ ప్రతినిధి మామిళ్లపల్లి విజయలక్ష్మి చేతుల మీదుగా ఆదివారం రూ.50 వేల నగదు తోపాటు రూ.40 వేలు విలువచేసే లాప్‌టాప్ అందచేశారు. ఈ సందర్భంగా సంస్థ కో ఆర్డినేటర్ తాయి కరిముల్లాబాబు మాట్లాడుతూ ప్రతిభ ఉంచి ఆర్థిక ఇబ్బందులతో చదువుకోలేని నిరుపేద విద్యార్థులకు తమ సంస్థ చేయూతనిస్తోందన్నారు. నిరుపేద కుటుంబానికి చెందిన హారతి శివప్రియ ఒంగోలులోని ప్రభుత్వ కళాశాలలో ఎంబీబీఎస్ మొదటి సంవత్సరం చదివేందుకు ఫ్రీ సీటు సాధించింది. చెల్లించవలసిన ఫీజులు ప్రభుత్వం ఫీజు రీఇంబర్స్ మెంటు కింద చెల్లించగా, హాస్టల్ ఫీజు నిమిత్తం చెల్లించవలసిన రూ.50 వేలను తాము చెల్లిస్తున్నట్లు చెప్పారు. మెడిసిన్ పూర్తి అయ్యేంతవరకు విద్యార్థికి ప్రతి యేటా హాస్టల్ ఫీజు తామె చెల్లించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో చెరుకుంపాలెం గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ తుమ్మా శౌర్రెడ్డి, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ



డైరీని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట: రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ (రూటా ఏపీ) డైరీ, క్యాలెండర్లను ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి ఆదివారం తన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించా రు. ఈ సందర్భంగా మాట్లా డుతూ ఉర్దూ పాఠశాలలు, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తమ వంతు సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అధ్యక్షుడు షేక్ మహబూబు సుభాని, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ మొహిద్దీన్ బాషా, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి అబ్దుల్ ముజీబ్, సంఘ నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కల్యాణ మండపానికి విరాళం



చెక్కు ఈఓ సుధాకరరెడ్డికి అందజేస్తున్న దాత అల్లూరి పేరయ్య

నరసరావుపేట రూరల్: మండలంలోని ఇస్సప్పాలెంలో ఉన్న శ్రీ మహంకాళి అమ్మవారి దేవస్థానం కల్యాణ మండపానికి హైదరాబాద్‌కు చెందిన అల్లూరి పేరయ్య, సుమతి దంపతులు రూ.65వేల విరాళం అందజేశారు. ఆలయ కార్యాలయంలో ఆదివారం విరాళం చెక్‌ను ఈవో టి.సుధాకరరెడ్డికి దా త పేరయ్య అందించారు. కల్యాణ మండపంలోని ఏసీ ఏర్పాటుకు చెక్‌ను దాత అందించినట్టు ఈవో తెలిపారు.దేవస్థానానికి అనుబంధంగా అభివృద్ధి చేస్తున్న కల్యాణ మండపంలో మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు భక్తులు విరాళాలు ఇచ్చి సహకరించాలని ఆయన కోరారు.

భక్తిశ్రద్ధలతో లక్ష కుంకుమార్చన పూజలు



వినుకొండ(నూజెండ్ల): శ్రీ వేదమాత అర్చక పురోహిత సేవా సంఘం ఆధ్వర్యంలో వినుకొండ పాత శివాలయంలో ఆదివారం సప్తమ వార్షిక లక్ష బిల్వార్చన, అమ్మవారి లక్ష కుంకుమార్చన ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గంలోని అర్చకులు, పురోహితులు కుటుంబ సమేతంగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పాలపర్తి సుబ్బయ్య, యడవల్లి శ్రీనివాసరావు, అరిపిరాల శివ, జె.రాంబాబు, తెలికేపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికే నవరత్నాలు

ఎమ్మెల్యే నంబూరు శంకరరావు



నిండుజర్లలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న ఎమ్మెల్యే శంకరరావు

అచ్చంపేట: రాష్ట్ర చరిత్రలో ఎన్నడూలేని విధంగా సంక్షేమం, అభివృద్ధి పథకాలతో ప్రజలకు మేలు జరిగేందుకే సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నవరత్నా పథకాలను తీసుకు వచ్చారని ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి మండలంలోని కొండూరు పంచాయతీ పరిధిలోని నిండుజర్ల, ఎస్సీ, ఎస్టీ కాలనీలలో ఎమ్మెల్యే ఇంటింటికి తిరిగి సంక్షేమ పథకాల అమలును వివరించారు. ప్రభుత్వ సంక్షేమ కరపత్రాలను పంపిణీ చేశారు. గత మూడున్నరేళ్లలో ఏ ఇంటికి ఎంత లబ్ధి చేకూరిందో వివరించారు. సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులతో చర్చించి తగు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామన్నారు. ప్రతి వీధికి పక్కా రోడ్లు వేయించామని, అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అమలు చేశామని చెప్పారు. ఏ ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి గత మూడేళ్లలో చేశామన్నారు. తిరిగి మీముందుకు వచ్చే హక్కు తమకే ఉందన్నారు. అబద్ధపు హామీలతో మోసం చేసిన చంద్రబాబుకు వచ్చే ఎన్నికల్లో మళ్లీ గుణపాఠం చెప్పాలన్నారు. ఏ విధమైన అభివృద్ధి చేయని గత ప్రభుత్వ పాలకులకులకు బుద్ధిచెప్పాలన్నారు. నిరుపేదలకు చెందాల్సిన భూముల్లో గుంతలు తీసి మట్టి అమ్ముకుని కోట్లాది రూపాయలు స్వాహాచేసిన గత ఎమ్మెల్యే కొమ్మాలపాటికి ఓటు కోసం వచ్చే నైతిక హక్కులేదన్నారు.

గత మూడేళ్లలో కొండూరులో రూ.16 కోట్ల అభివృద్ధి పథకాలు

కొండూరు సచివాలయ పరిధిలో గత మూడున్నరేళ్లలో రూ.16 కోట్ల సంక్షేమ, అభివృద్ధి పనులు చేసినట్లు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు వివరించారు. రూ. 11.10 కోట్లతో సంక్షేమ పథకాలు అందించామని, రూ.5.89 కోట్లతో గ్రామంలో అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. అమ్మఒడి ద్వారా 582 మంది తల్లలకు రూ.2.20 కోట్లు, వైఎస్సార్ భరోసా ద్వారా రూ.779 మంది రైతులకు రూ.2.40 కోట్లు, వైఎస్సార్ చేయూత ద్వారా రూ.87 లక్షలు, వైఎస్సార్ ఆసరా ద్వారా రూ.48 లక్షలు, జగనన్న విద్యాదీవెన, వసతి దీవెన ద్వారా రూ.40 లక్షలు అందించామన్నారు. ఇవి కాక వైఎస్సార్ పెన్షన్ కానుక క్రింద రూ.597మంది నిరుపేదలకు రూ.4.18 కోట్లు అందచేసిన ఘనత జగనన్న ప్రభుత్వానిదేనన్నారు. గ్రామంలో నాడు-నేడు పథకం ద్వారా రూ.1.20 కోట్లతో పాఠశాలల బాగుచేసినట్లు చెప్పారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మా విజయ ప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, వ్యవసాయ యూనివర్శిటీ మాజీ డైరెక్టర్ నెల్లూరి చంద్రబాబు, సొసైటీ అధ్యక్షుడు రామిశెట్టి రంగయ్య, ఉప ఎంపీపీ గంగసాని బాబు, ఎఎంసీ మాజీ డైరెక్టర్ అంబటి నారాయణ, అచ్చంపేట సర్పంచ్ కంబాల వీరబా, కొండూరు గ్రామ సర్పంచ్ కుందురు రామాంజనేయులు, చొప్పరపు రామయ్య, రంగా, వెంకాయమ్మ, యల్లమంద, తదితరులు పాల్గొన్నారు.

పలువురు వైఎస్సార్ సీపీలో చేరిక



టీడీపీ నుంచి పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

క్రోసూరు: క్రోసూరు వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మండలంలోని అందుకూరు గ్రామానికి చెందిన టీడీపీ కి చెందిన 25 కుటుంబాల కార్యకర్తలు ఎమ్మెల్యే నంబూరుశంకరరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఆదివారం జరిగిన కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్సార్ సీపీకి రోజురోజుకు మరింత ఆదరణ పెరుగుతుందన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గంలో టీడీపీ పరిస్థితి ఎండమావులేననిన్నారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చూసి పేదలు, బడుగు బలహీన వర్గాలకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అండగా ఉండడం, పార్టీలకు, కులాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలకు సమస్థాయిలో చేయూత నిస్తుండడంతో ప్రజలు వైఎస్సార్ సీపీకి జై కొడుతున్నారని అన్నారు. మండలంలోని అందకూరు గ్రామంలో ఎస్సీకాలనీలో అన్ని రహదారులు సీసీ రోడ్లు చేసామని అన్నారు. ఇంకా ఏదైనా మిగిలి ఉన్న అభివృద్ధి పనులు త్వరలో పూర్తిచేస్తామని తెలియ చేశారు. తాను పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటానని, ఏ సమయంలో నైనా అవసరమైతే తనను సంప్రదించవచ్చునన్నారు. వైఎస్సార్ సీపీలో చేరిన వారిలో చిల్కాబాబూరావు, కోటేశ్వరరావు, పారుపల్లినాగేశ్వరరావు, చిల్కా కిరణ్‌కుమార్, చిల్కా యేబు,సిద్దెల తిరుమలయ్య, దానయ్య, చిలకా ఆనందరావు, యేనా, దేవానందరాజు, యోహోషువా, ప్రసాదు, వెంకటేశ్వర్లు, గంగయ్య, పున్నారావు, బాలయేసు, శ్రీను, చిన్నారు తదితరులు 25 కుటుంబాల వారున్నారు. కార్యక్రమంలో అందుకూరు గ్రామ గ్రామసర్పంచ్ జంగా సౌభాగ్యలక్ష్మీ, జంగా నవీన్, క్రోసూరు పార్టీ నాయకులు షేక్ కార్పోరేషన్ డైరక్టర్ షేక్ మస్తాన్, షేక్ గఫూర్, గార్లపాటిదాసు, డాక్టర్ షరీఫ్, విప్పర్ల మాజీ సర్పంచ్ నర్రావాసుదేవరావు, వెలది అప్పారావు, అనుముల కోటిరెడ్డి, పట్టీల శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

బంగారు మాయంపై పోలీసుల విచారణ

సత్తెనపల్లి(ముప్పాళ్ళ): మండలంలోని రెంటపాళ్ళ గ్రామంలోని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా శాఖలో బంగారు ఆభరణాల మాయం పై పోలీసులు విచారణ చేపట్టారు. బ్యాంక్ పరిధిలోని 49 మందికి చెందిన సుమారు రూ.1.52 కోట్ల విలువ చేసే 3149.42 గ్రాముల బంగారం మాయమైన సంగతి తెలిసిందే. దీనిపై బ్యాంక్ అధికారులు పోలీసులకు ఫిర్యాదు చేసిన నేపథ్యంలో ఆదివారం బ్యాంక్‌లో బంగారు ఆభరణాలు కుదువ పెట్టి రుణాలు తీసుకున్న రైతులను రూరల్‌స్టేషన్‌కు పిలిపించారు. ఒక్కొక్కరిని పిలిపించి వారి నుంచి పూర్తి వివరాలు నమోదు చేసుకున్నారు. కుదువ పెట్టిన బంగారు ఆభరణాల వివరాలు, ఎంత మేర రుణం తీసుకున్నారు, బంగారు మాయమైన విషయం ఎలా తెలిసింది అనే అంశాలపై వారి నుంచి వివరాలు నమోదు చేసుకున్నట్లు తెలిసింది. రుణాలు తీసుకునే సమయంలో బ్యాంకు సిబ్బంది వ్యవహార శైలి పైన ఆరా తీశారు. ఇప్పటికే బ్యాంక్ మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్‌లను అనుమానిస్తూ బ్యాంక్ ఉన్నతాధికారులు విధుల నుంచి తప్పించారు. ఈ వ్యవహారంలో ఎంత మంది పాత్ర ఉందనే కోణంలోను పోలీసులు దృష్టి సారించారు. కొంతమంది రాజకీయనాయకుల పాత్ర ఉన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఎంతో నమ్మకంతో రైతులు కుదువపెట్టిన బంగారం మాయం అవటం పట్ల సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

మహాన్నదానం

గురజాల : అన్ని దానాల కన్నా అన్నదానం మిన్న అని వైస్ ఎంపీపీ వేముల శేషమ్మ చలమయ్య అన్నారు. మండల పరిధిలోని చర్లగుడిపాడు గ్రామంలో వేంచేసియున్న శ్రీ భద్రావతి సమేత భావన ఋషి శాంతి కల్యాణంను పురస్కరించుకుని ఆదివారం సాయంత్రం గ్రామంలో అన్నప్రసాద కార్యక్రమాన్ని నిర్వహించారు. పద్మశాలీయులు, దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కావూరి అంజిబాబు, జె నాగేశ్వరరావు, పద్మశాలీయుల సంఘం పెద్దలు జంజనం తిరుపతిరావు, శిరసాల శివ గోవిందరావు, కాకుమాను శ్రీనివాసరావు, దుర్గి రమేష్, శిరసాల వీరాంజనేయులు,వేశాల శివయ్య, గోలి సైదులు తదితరులున్నారు.

రోడ్డు భద్రత అందరి బాధ్యత

ఎస్ఐ అనంత కృష్ణ

గురజాల : రహదారి ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని ఎస్ఐ బి అనంత కృష్ణ సూచించారు. పట్టణంలో బ్రహ్మనాయుడు విగ్రహం వద్ద రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఆదివారం వాహనదారులకు, ప్రయాణీకులకు ఆదివారం అవగాహన కల్పించారు. వాహన చోదకులు తీసుకోవాల్సి జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నల్స్‌పై అవగాహన వంటి కార్యక్రమాలపై అవగాహన కలిగివుండాలన్నారు.

రబీ సాగుకు సమాయత్తం

- ముమ్మరంగా వరినాట్లు
- కండె దశలో మొక్కజొన్నపంట



మాదల సమీపంలో వరినాట్లువేస్తున్న కూలీలు



సాగైన మొక్కజొన్న పంట

ముప్పాళ్ళ: మండలంలోని అన్ని గ్రామాల్లోను రబీ సాగు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. తుఫాన్ ప్రభావంతో పత్తి పంట దెబ్బతినడంతో పంటను పీకేసి మొక్కజొన్న సాగు చేశారు. సాగుకు అవసరమైన నీరు కాల్వల ద్వారా సకాలంలో అందుతుండడంతో ఆశాజనకంగా మారింది. పంట కండె దశలో ఉండడంతో దిగుబడుల పై రైతులు ఆశలు పెట్టుకున్నారు. గత ఏడాది మద్దతు ధర కూడా లభించటంతో ఈ ఏడాది సాగు విస్తీర్ణంలో మరింత పెరిగినట్లు వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. మండలంలో ఇప్పటి వరకు 3,500 ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేపట్టారు. వీటితో పాటుగా సాగర్ ఆయకట్టు పరిధిలోని కాలువలకు నీటి విడుదల చేస్తుండటంతో దాళ్వా వరి సాగు చేపట్టారు. వరి నాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. కొంత కూలీల కొరత ఉన్నప్పటికీ సాగు చేసేందుకు ఆసక్తి చూపుతున్నారు. నీటి సౌకర్యం ఉన్న భూముల్లోనే సాగు చేపడుతున్నారు. మొత్తం ఇప్పటి వరకు సుమారు 250 ఎకరాల్లో వరి సాగు చేయగా, మరో 400 ఎకరాల్లో సాగు చేసేందుకు నారు సిద్ధం చేశారు.

ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి

-ఎమ్.అరుణ, మండల వ్యవసాయాధికారి

రైతులు రబీలో సాగు చేసిన పంటల వివరాలను ఈ-క్రాప్‌లో నమోదు చేసుకోవాలి. ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏమైనా నష్టం జరిగితే పంటనష్ట సాయం పొందేందుకు వీలుంటుంది. పంట అమ్ముకునేటప్పుడు ప్రభుత్వం అందించే మద్దతుధర దక్కాలంటే తప్పనిసరిగా ఈక్రాప్ నమోదు చేసుకోవాలి. రబీ సాగులో ఇప్పటి వరకు సుమారు 55శాతం ఈ-క్రాప్ నమోదు ప్రక్రియ పూర్తయింది. అన్ని గ్రామాల్లోని రైతులు రైతుభరోసా కేంద్రంలోని వ్యవసాయశాఖ సిబ్బంది ద్వారా పంట నమోదు చేసుకోవచ్చు.

వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి



సంఘటన స్థలంలో మృతిచెందిన సంగారావు

దాచేపల్లి : ఆగి ఉన్న లారీని ఢీకొట్టి వ్యక్తి మృతిచెందిన ఘటన ఆదివారం జరిగింది. నగర పంచాయతీ పరిధిలోని భవ్య పెట్రోల్ బంకు వద్ద ఆగి ఉన్న లారీని ద్విచక్రవాహనంతో ఢీకొట్టడంతో ద్విచక్రవాహనంపై ఉన్న పిడుగురాళ్ల మండలం వీరాపురంకు చెందిన కుర్ర సంగారావు(47) దుర్మరణం చెందారు. వివరాలు ఇలా ఉన్నాయి. వ్యక్తిగత పనుల నిమిత్తం దాచేపల్లికి ద్విచక్రవాహనంపై సంగారావు, మల్లికార్జునరావులు వచ్చారు. తిరిగి ఇంటికి వెళ్తున్న క్రమంలో పెట్రోల్ బంక్ వద్ద ఆగిఉన్న లారీని అతివేగంగా ద్విచక్రవాహనంతో ఢీకొట్టారు. ద్విచక్రవాహనం నడుపుతున్న సంగారావు అక్కడికక్కడే మృతిచెందగా, మల్లికార్జునరావు తీవ్రంగా గాయపడ్డారు. ఘటనా స్థలంను పోలీసులు పరిశీలించారు. మృతుడి భార్య స్వాతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ షేక్ బిలాలుద్దీన్ తెలిపారు.


పాల ట్యాంకర్ ఢీకొట్టి గుర్తుతెలియని వ్యక్తి మృతి...

పాలట్యాంకర్ ఢీకొట్టి గుర్తుతెలియని వ్యక్తి మృతిచెందిన సంఘటన భవ్య పెట్రోల్ బంకు సమీపంలో ఆదివారం జరిగింది. సుమారుగా 60 ఏళ్ల వయస్సున్న వ్యక్తి ద్విచక్రవాహనంపై రోడ్డు పక్కన నిలబడ్డాడు. హైదరాబాద్ వైపు నుంచి పిడుగురాళ్ల వైపు వెళ్తున్న పాలట్యాంకర్ ఢీకొట్టడంతో గుర్తు తెలియని వ్యక్తి మృతిచెందాడు. సంఘటన స్థలాన్ని పోలీసులు పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాగరమాత దేవాలయంలో భక్తుల సందడి

విజయపురిసౌత్: సాగరమాత ఆలయంలో ఆదివారం భక్తుల సందడి నెలకొంది. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు సాగర్‌మాత పుణ్యక్షేత్రానికి తరలి వచ్చారు. మతసామరస్యానికి ప్రతీకగా నిలిచే సాగరమాత ఆలయంలో భక్తులు మొక్కుబడులు జరుగుతున్నాయి. ఉదయం భక్తులు కృష్ణానదిలో స్నానమాచరించి ఆలయ విచారణ గురువులు పామిశెట్టి జోసఫ్ బాలసాగర్ ఆధ్వర్యంలో నిర్వహించిన దివ్యబలి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయ ఆవరణలో తేరు ప్రదక్షణ నిర్వహించారు. ఆ తరువాత జపమాల క్షేత్రంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గిరిజనుల అభ్యున్నతికి సేవాలాల్ కృషి



యడ్లపాడు: గిరిజనుల అభ్యున్నతికి పాటుపడిన మహనీయుడు సంత్ సేవాలాల్ అని ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు బి. శ్రీనునాయక్ పేర్కొన్నారు. యడ్లపాడు సుగాలీ కాలనీలోని మేరమ్మ ఆలయంలో ఆదివారం సంత్ సేవాలాల్ 284వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సుగాలీల ఆరాధ్యదైవమైన సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న బోయపాలెం ఎస్టీకాలనీలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో సంఘం ప్రధాన కార్యదర్శి కుంభ నాగేశ్వరరావు, యడ్లపాడు మండల అధ్యక్షుడు వి. శ్రీనివాస్‌నాయక్, చిలకలూరిపేట పట్టణ గౌరవ అధ్యక్షుడు బి. చిన్నానాయక్, సహాయ కార్యదర్శి దేవర డేవిడ్, నాయకులు ఆర్. శంకర్‌నాయక్, ఆర్. కన్నయ్యనాయక్, ఆర్. శివ నాయక్, యం. శంకర్‌నాయక్ పాల్గొన్నారు.

అటవీ భూములు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



గిరిజన రైతులకు అటవీభూహక్కు పట్టాలను అందచేస్తున్న ఎమ్మెల్యే నంబూరు శంకరరావు

అచ్చంపేట: దశాబ్దాలుగా ఎదురు చూసిన గిరిజన రైతుల కల నెరవేరింది. మండలంలోని కొండూరు పంచాయతీ పరిధిలోని శ్రీనివాసతండా, సట్టుబడి తండాలకు చెందిన 14 మంది నిరుపేద గిరిజన రైతులకు ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ఆదివారం అటవీ భూహక్కు పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. ఎన్నో యేళ్లుగా అటవీ భూహక్కు చట్టం ద్వారా అటవీ భూములపై తమకు హక్కు కలిపించాలని దశాబ్దాల కాలంగా గిరిజన రైతులు ఎదురు చూస్తున్నా గత పాలకులు పట్టించుకోలేదన్నారు. ఎన్నో పోరాటాలు చేసి విసికిపోయిన రైతులందరికి పట్టాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా ఇకపై గిరిజన రైతులకు సర్వహక్కులు లభిస్తాయని చెప్పారు. చిన్న తరహా అటవీ ఉత్పత్తులు, అడవిలో ఉండే నీటి వనరులు, అడవిలో పశువులను మేపుకునేందుకు, ఆవాసపు, నివాసపు హక్కులతోపాటు అడవిలోని అన్ని దారులపై సర్వహక్కులు ఈ ప్రాంత గిరిజనలకు లభిస్తాయని చెప్పారు. తమది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమన్నారు. గత ఎన్నికల్లో కొండూరు గ్రామస్తులు తనను ఎంతో ఆదరించారని, వారికిచ్చిన అన్ని వాగ్దానాలను నెరవేర్చానన్నారు. కల్లబొల్లి కబుర్లతో, అబద్ధపు హామీలతో, నిరుపేదల భూములను కొల్లగొట్టాలనుకునే తెలుగు దేశం నాయకులకు బుద్ధి చెప్పాలన్నారు. గతంలో కన్నా అత్యధిక మెజార్టీతో వైఎస్సార్ సీపీని గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గిరిజన రైతులు తమ కల ఇన్నాళ్లకు నెరవేరిందని సంతోషం వ్యక్తం చేశారు. సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఎమ్మెల్యే నంబూరు శంకరరావుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తుమ్మా విజయప్రతాప్‌రెడ్డి, ఎంపీపీ భూక్యా రజనీకృష్ణానాయక్, మండల పార్టీ కన్వీనర్ చిల్కా చంద్రయ్య, మాజీ ఎంపీపీ రామకోటేశ్వరరావునాయక్, ఎస్టీ నాయకులు శ్రీరాములునాయక్, తహసీల్దార్ పద్మారాణి, వీఆర్వోలు, గ్రామ సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పార్టీ ప్రముఖులు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీ తిరుపతమ్మ కల్యాణం



విశేష అలంకరణలో శ్రీగోపయ్య సమేత శ్రీలక్ష్మీతిరుపతమ్మతల్లి అమ్మవారు



గ్రామోత్సవంలో నృత్యాలు చేస్తున్న అమ్మ మాలధారణ భక్తులు

నకరికల్లు: స్థానిక శ్రీగోపయ్య సమేత శ్రీలక్ష్మీ తిరుపతమ్మతల్లి కల్యాణ వేడుకలు, జ్యోతిమహోత్సవం, గ్రామోత్సవం ఆదివారం వైభవంగా నిర్వహించారు. వేడుకలను పురస్కరించుకుని ఆలయంలోని అమ్మవారిని, స్వామివారిని విశేషంగా అలంకరించారు. విశేషపూజలు చేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై స్వామివారు, అమ్మవార్ల ఉత్సవమూర్తులు కొలువుదీరగా గ్రామోత్సవం ఘనంగా నిర్వహించారు. డప్పు వాయిద్యాల నడుమ అమ్మమాలధారణ భక్తులు అమ్మవారి కీర్తనలు ఆలపిస్తూ నృత్యాలు చేశారు. పురవీధుల్లో గుండా గ్రామోత్సవం సాగగా భక్తులు వార్లుపోసి మొక్కులు చెల్లించారు. గ్రామోత్సవం అనంతరం ఆలయంలో కల్యాణవేడుక కమనీయంగా సాగింది. వేదపండితుల మంత్రోచ్చారణల కల్యాణఘట్టాన్ని శాస్త్రోక్తంగా జరిపించారు. అమ్మస్వామి వేడుకలను పర్యవేక్షించారు. పలుగ్రామాల నుంచి తరలివచ్చిన అమ్మమాలధారణ భక్తులు కల్యాణవేడుకలో పాల్గొన్నారు. అమ్మవారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా ఆలయం వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని అన్నప్రసాదాన్ని స్వీకరించారు.

వేదవ్యాసభగవానుని విగ్రహానికి జలాధివాసం



వేదవ్యాసవిగ్రహానికి పూజలు చేస్తున్న భవఘ్నిగురూజీ దంపతులు

అమరావతి: వేదవ్యాసభగవానునికి మండల పరిదిలోని వైకుంఠపురం భవఘ్ని అరామం సమీపంలో వ్యాససనాతనధర్మక్షేత్రంలో వ్యాసభగవానుని విగ్రహా ప్రతిష్ఠామహోత్సవాల్లో రెండవరోజు ఆదివారం ఆగమశాస్త్రప్రకారం నర్వహించారు. పాంచాహ్నికదీక్షతో నిర్వహించే ఈ విఘ్నేశ్వరపూజతో ప్రారంభమైన ప్రతిష్ఠమహోత్సవాల్లో వేదపండితులు ప్రధానవేదికార్చనలో సోమనాధపూజ కార్యక్రమం నిర్వహించారు. యాగార్చన, నిత్యహోమాలు నిర్వహించారు. అనంతరం ద్వాదశపాత్రసాధన, తత్తత్‌దేవతా మూల మంత్రహవనములు, ప్రతిష్ఠామూర్తులకు లక్ష్మణోద్ధారణం నిర్వహించారు. అనంతరం వేదవ్యాసభగవానుని విగ్రహానికి అష్టముత్రకాస్నపనం, నేత్రోన్మీలనం,దశమహాదర్శన దర్శనము లు,సాయంత్రం ఐదుగంటలకు వ్యాససహస్రనామ హోమం, బింబ శుద్ధిపురస్కృత 108 బిందెల తోజలాధివాసం నిర్వహించారు. కార్యక్రమాల్లో భవఘ్నిగురూజీ దంపతులచే ప్రతిష్ఠయాజ్ఞికబ్రహ్మ బ్రహ్మశ్రీ నందివెలుగు శ్రీబాలాజీ గురుకుల్ యాజ్ఞిక పర్యవేక్షణలో ఆగమశాస్త్రయుతంగ క్రతువులను నిర్వహించారు.

జాతీయస్థాయి ఎద్దుల బలప్రదర్శన పోటీలు



మాట్లాడుతున్న కమిటీ సభ్యులు, రెడ్ల అన్నదాన సత్రం అధ్యక్షులు పులి ఓబుల్‌రెడ్డి

రెంటచింతల: మహాశివరాత్రి పర్వదినం పురస్కరించుకుని ఫిబ్రవరి 12 నుంచి 17వ తేదీ వరకు జాతీయ స్థాయిలో ఒంగోలు జాతి ఎద్దుల బండలాగు ప్రదర్శన పోటీలను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు, రెడ్ల అన్నదాన సత్రం అధ్యక్షులు పులి ఓబుల్‌రెడ్డి, కార్యదర్శి మందలపు వెంకటరెడ్డి తెలిపారు. ఆదివారం మండలంలోని పాలువాయి జంక్షన్‌లో వేంచేసిన శ్రీ కనకదుర్గమ్మవారి దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆశీస్సులతో, వైఎస్సార్ సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి సారథ్యంలో సత్రశాలలో వేంచేసిన శ్రీ గంగా భ్రమరాంభ సమేత మల్లిఖారునస్వామి దేవస్థానం సమీపంలో ఉన్న అఖిలభారత రెడ్ల కుల గురువు శ్రీ శివభక్త కుంటి మల్లారెడ్డి అన్నదాన సత్రం మైదానంలో ఈ ఎద్దుల ప్రదర్శన పోటీలను నిర్వహిస్తున్నట్లు వారు వెల్లడించారు. మొత్తం 6 విభాగాలకు గాను ఒక్కొక్క విభాగంలో 7,8 బహుమతులు చొప్పున 41 బహుమతుల ద్వారా రూ.10.17 లక్షలు విజేతలైన రైతు సోదరులకు అందచేయడం జరుగుతుందన్నారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ ఎద్దుల బలప్రదర్శన పోటీల్లో పెద్ద సంఖ్యలో రైతన్నలు పాల్గొని విజయ వంతం చేయాలని వారు కోరారు. పూర్తి వివరాలకు : 9908775005, 8096154409, 9704005849 నంబర్లను సంప్రదించాలన్నారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు రెడ్ల సత్రం ట్రెజరర్ నెవలి సీతారామిరెడ్డి, పత్తి కోటిరెడ్డి, యర్రెద్దుల శ్రీనివాసరెడ్డి, గోగుల వెంకటేశ్వరరెడ్డి, ఆరికట్ల కాశిరెడ్డి, పేరం వెంకటరామిరెడ్డి, బరువు శ్రీనివాసరెడ్డి, చపారపు భాస్కర్‌రెడ్డి, గాదె వీరారెడ్డి, సిద్దవటం శివారెడ్డి, లింగిరెడ్డి కోటిరెడ్డి, చింతా శివారెడ్డి, తాతిరెడ్డి రామకృష్ణారెడ్డి, గాదె బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

పవిత్ర హృదయంతో ప్రార్థించాలి

రెంటచింతల: పవిత్ర హృదయంతో ప్రార్థించినవారు కరుణమయురాలైన కానుకమాత తల్లి చల్లని ఆశీస్సులు పొందుతారని రాయవరం విచారణ గురువులు రెవ.ఫాదర్ కొమ్మారెడ్డి సందీప్ అన్నారు. కానుకమాత చర్చి 173వ మహోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం విచారణ గురువులు ఏరువ లూర్దుమర్రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఆనందపేట కాలనీలో ఏర్పాటు చేసిన నవదిన ప్రార్థనలలో భాగంగా నిర్వహించిన పవిత్ర సమష్టి దివ్య పూజాబలిలో ఫాదర్ సందీప్ భక్తులను ఉద్దేశించి మాట్లాడారు.